సూర్య
నేటి దినపత్రిక
17వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శనివారం 29, జూన్ 2024 పేజీలు - 8

# చందంపేట తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనఖీ చేసిన నల్గొండ జిల్లా కలెక్టర్



నల్గొండ జిల్లా బ్యూరో

ప్రజావాణి, ధరణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశించారు. దీనివల్ల నిజమైన లబ్దిదారులకు జాప్యం లేకుండా వారి సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. శుక్రవారం చందంపేట తహసిల్, ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఎన్ని ఫిర్యాదులు స్వీకరించారని అడగగా తహసిల్దార్ కార్యలయంలో 266 ఫిర్యాదులు స్వీకరించినట్లు వివరించారు. ప్రజావాణి ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి పిటీషన్లు, ఆయా కేటగిరి వారిగా వచ్చిన ఫిర్యాదులను అడిగి తెలసుకున్నారు. దేవరకొండ ఆర్డీవో శ్రీరాములు, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో లక్ష్మి, ఎంపీపీ పార్వతి ఉన్నారు.

## ఎస్ఎల్‌బిసి, ఏఎమ్ఆర్‌పి ఒకటవ

# టన్నెల్ ఔట్లెట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## కలెక్టర్ సి.నారాయణ రెడ్డి





ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో

ఎస్ఎల్‌బిసి, ఏఎమ్ఆర్‌పి ఒకటవ టన్నెల్ ఔట్లెట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌తో కలిసి ఎస్ఎల్‌బిసి, ఏఎమ్ఆర్‌పి ఒకటవ టన్నెల్ ఔట్‌లెట్‌ను సందర్శించారు. ముందుగా జిల్లా కలెక్టర్ టన్నెల్ ప్రాజెక్ట్ కార్యాల యంలో ప్రాజెక్ట్ ఇంజ నీర్లు, ప్రాజెక్ట్ నిర్మాణం చేప ట్టిన జయప్ర కాశ్ అసోసి యేట్స్ లిమిటెడ్ కంపెనీ ప్రతి నిధిలతో టన్నెల్ నిర్మాణ పనులపై సమీక్ష నిర్వహించారు. ఏజెన్సీ ప్రెసిడెంట్ అనిల్ కుమార్ కలెక్టర్‌కు వివరిస్తూ ప్రపంచం లోనే ఇది అతిపెద్ద 5వ పొడవైన టన్నెల్ అని, 10 మీటర్ల డయాతో చేపట్టిన ఈ టన్నెల్ మొత్తం పొడవు 43.99 కిలోమీటర్లు ఉందని తెలిపారు. ఈ టన్నెల్ ద్వారా 4000 క్యూసెక్కుల నీటిని తీసుకువెళ్లే సామర్థ్యంతో డిజైన్ చేయడం జరిగిందని, గరిష్టంగా 5570 క్యూసెక్కుల నీటి సామర్ధ్యం ఈ టన్నెల్‌కు ఉంటుం దని, శ్రీశైలం ప్రాజెక్ట్ ఎడమకాలువ ద్వారా 1925 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో టన్నెల్ నిర్మాణం చేపట్టగా, సవరించిన అంచనాల ప్రకారం ప్రాజెక్ట 4658.59 కోట్ల రూపాయలకు పెరిగిందని తెలిపారు. టన్నెల్ నిర్మాణం ఆలస్యం కావడానికి ఆయన కలెక్టర్‌కి వివరిస్తూ రాష్ట్ర విభజన, కరోనా తదితర కారాణాల వల్ల టన్నెల్ నిర్మాణ పనులు ఆలస్యం అయ్యాయని వెల్లడించారు. అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలో ఉన్న మన్నెవారి పల్లి ఎస్ఎల్ బిసి టన్నెల్ ఒకటవ ఔట్‌లెట్‌ను సందర్శించారు. ఇది చాల ముఖ్యమైన ప్రాజెక్ట్ అని, అందువలన త్వరితగతని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులతో పాటు, జయప్రకాష్, అసోసియేట్స్ ప్రతినిధులతో కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్పీలు, డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్(నక్కలగండి) ప్రాజెక్టను సందర్శించారు. దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు, టన్నెల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జిజెవి సత్యనారాయణ, డిఈ చక్రపాణి, లలిత, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మహేందర్, రవిరాజ్‌తో పాటు జయప్రకాష్, అసోసియేట్స్ లిమిటెడ్ ప్రాజెక్ట్ ఏజెన్సీ ఏజీఎంలు దీపక్ జైన్, వీరేందర్ సింగ్, చందంపేట తహసిల్దార్ శ్రీనివాస్, చందంపేట ఎంపీపీ పార్వతి తదితరులు ఉన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి

# కేసీఆర్ ఒక పిచ్చి తుగ్లక్

## శివన్నగూడ ప్రాజెక్ట్ ముంపు గ్రామాలను ఆగం చేసిండు

## కాంగ్రెస్ ప్రభుత్వం భూనిర్వాసితులకు అండగా ఉంటుంది

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి





మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక తుగ్లక్ లాగా ఆలోచించి శివన్నగూడ ప్రాజెక్ట్ ముంపు గ్రామాలను తప్పుదోవ పట్టించాడని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ప్రాజెక్ట్ ఆయక ట్టను సందర్శించి ప్రాజెక్ట్ నిర్మాణం బ్లూప్రింట్ చిత్రాన్ని ఇంజనీర్లతో పరిశీలించారు. అనంతరం ముప్పు బాధితులతో మాట్లాడారు. 2015లో శంకుస్థాపన చేసిన కేసిఆర్ రెండు సంవత్సరాలలో కుర్చీ వేసుకుని పూర్తి చేస్తామని నిర్వాసితులను తప్పుదోవ పట్టించి పది సంవత్సరాలు కాలయాపన చేశారని ఆయన మండిపడ్డారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని ఏదుల రిజర్వాయర్ నుంచి కాలువల ద్వారా సొరంగం ద్వారా ఈ ఆనకట్టలోకి నీరు వస్తే ఈ ప్రాజెక్ట్ ద్వారా నియోజకవర్గంలో రెండు లక్షల ఎకరాలకు నీరు అందుతుందన్నారు. కానీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలివితక్కుల ఆలోచనల వల్ల కాలువలు తవ్వకుండా సొరంగాలు ఏర్పాటు చేయకుండా ముంపు గ్రామాలకు పూర్తిస్థాయిలో నష్ట పరిహారం చెలించకుండా ప్రాజెక్ట్ నిర్మాణం పనులు చేపట్టి ప్రజలను తప్పుదోవ పట్టించినట్లు తెలిపారు. కేవలం ఈ ప్రాంత ప్రజల ఓట్ల కోసం వారిని మభ్య పెట్టి దగా చేసిండని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తిస్థాయిలో చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ముంపు బాధితుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వర్షాలు ఎక్కువగా వస్తున్నాయని తద్వారా గ్రామాలు మునిగిపోయే అవకాశం ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. నర్సిరెడ్డిగూడెంలో 289 కుటుంబాలలో ఊరిలో నివసించే వారు 50 కుటుంబాలు ఉన్నాయని వారికి మిగతా 2లో

## దేవరకొండలోని పలు కిరాణ షాపుల పై

# లీగల్ మెట్రాలజీ శాఖ తనిఖీలు

నల్గొండ జిల్లా బ్యూరో



కిరాణా షాపులపై ఫిర్యాదు నేపథ్యంలో లీగల్ మెట్రాలజీ శాఖ జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి పి రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం పలు కిరాణ షాపులపై తనిఖీలు నిర్వహించింది. అందులో ముఖ్యంగా శ్రీ పద్మ కిరాణం అండ్ జనరల్ స్టోర్స్, జాహ్నవి ట్రేడర్స్, ఎస్ఎల్ఎన్ స్వామి కిరాణం, లక్ష్మి గణపతి కిరాణ, సాయి లక్ష్మి కిరాణంలో ప్యాకేజీలపై మ్యానుఫాక్షరింగ్ అడ్రస్, ఎమ్మార్పీ, అడ్రస్, కస్టమర్ కేర్‌నంబర్ వంటి వివరాలు ముద్రించి లేకపోవడంతో వారిపై 9 కేసులు నమోదు చేసి, 1,80,000 జరిమాన విధించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యాపారస్తులు తమ దుకాణాలలో డిక్లరేషన్ లేని ప్యాకేజీలు అమ్మరాదని అటువంటివి తనిఖీలలో దొరిక నట్లయితే వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వినియోగదారులకు ఎటువంటి కంప్లైంట్స్ ఉన్నా లీగల్ మెట్రోలజి శాఖ కార్యలయంను సంప్రదించవచ్చని లేదా వాట్సాప్ ద్వారా ఫోన్ నెంబర్ 9010651783కి కంప్లైంట్ చేయవచ్చని జిల్లా లీగల్ మెట్రోలజి అధికారి పి. రామకృష్ణ తెలిపారు.

# ధరణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

వివరాలు 8లో

# బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి రావాలని పాదయాత్ర, పూజలు






యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట మండలం ఎమ్మెల్యే సొంత గ్రామమైన సైదాపురం నుండి శుక్రవారం యాదగిరిగుట్ట వైకుంఠ ద్వారం వరకు కాంగ్రెస్ శ్రేణులు పాదయాత్ర. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అభిమానులు పాదయాత్ర చేశారు. ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు మంత్రి పదవి రావాలని కోరుతూ సైదాపూర్ గ్రామం నుండి స్థానిక యాదాద్రి వైకుంఠ ద్వారం వరకు పాదయాత్ర చేసి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి రావాలని పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టారు.ప్రజా సేవ చేసి అనునిత్యం ప్రజల్లో ఉంటు ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసే బీసీ వర్గానికి చెందిన బీర్ల ఐలయ్యకు కాంగ్రెస్ పార్టీ మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. దుంబాల వెంకట రెడ్డి, అచ్చిన సిద్దేశ్వర్ గ్రామ శాఖ అధ్యక్షులు గంధ మల్ల కిష్టయ్య యూత్ అధ్యక్షులు గుండా సిద్ధులు శిక ఉపేందర్ బిర్లా రాజశేఖర్ అధ్యక్షతన పాదయాత్ర చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రుద్రబోయిన రాజశేఖర్, కర్రే చంద్రమౌళి, పుప్పాల శ్రీధర్, బొట్టు ప్రభాకర్, చాగంటి గణేష్, పోతురాజు, సారాశి బాలరాజు, సారాశి నవీన్, రేగు నవీన్ పాల్గొన్నారు.

# గఫూర్ సార్ మరణం బాధాకరం

నడిగూడెం, మేజర్‌న్యూస్ : రిటైర్డ్ ఉపాధ్యయులు షేక్ గఫూర్ మరణం బాధాకరమని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు ఎండి ఖలీల్ మహమ్మద్ అన్నారు. శుక్రవారం రామచంద్రపురం లోని గఫూర్ పార్థివ దేవం పై పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షేక్ కపూర్ సీనియర్ హిందీ పండీ ట్‌గా ఉత్తమ సేవలందించారన్నారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ గౌరవ అధ్యక్షలు శ్రీ బండారు నాగేశ్వరరావు,అధ్యక్షలు యండి ఖలీల్ అహ్మద్, కార్యదర్శిడి అంజయ్య,జిల్లా కౌన్సిలర్ యల్ బాలాజీ,సహా అధ్యకులు ఏ అప్పారెడ్డి, సీనియర్ సభ్యులు సి.హెచ్.విశ్వనాథం, యన్.వి.రామిరెడ్డి పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక పిచ్చి తుగ్లక్

(మొదటిపేజీ తరువాయి)

ఉన్న ప్లాట్లలో ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలని ఎమ్మెల్యేని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే ఇల్లు కట్టిస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు 6000 కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేసిందని, ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకుంటే ఫలితం ఉండదని ఆయన భూనిర్వాసితులకు వివరించారు. మీకు పూర్తి స్థాయిలో నష్టం జరిగింది. కాబట్టి పునరావాసం విలువైన చోట భూమిని ఇప్పించే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వారికి హామీ ఇచ్చారు. కొందరు రాజకీయ లబ్ది కోసం మిమ్మల్ని తప్పుదోవ పట్టిస్తే మోసపోవొద్దని వారికి సూచించారు. ప్రస్తుతం ఊరిలో వర్షపు నీరు వస్తే కట్ ఆఫ్ ట్రెంజ్ ద్వారా ఇంజనీర్ల సలహాలతో పంపించే ప్రయత్నం చేస్తామని ఎవరు భయపడవద్దని వారికి సూచించారు. అర్హులైన భూనిర్వాసితులకు ఆర్ అండ్ బి ప్యాకేజీ, ఇండ్ల పైసలు ఇప్పిస్తారని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో శివన్నగూడ ప్రాజెక్ట్ మేనేజర్ నరసింహారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాములు, డిఈ కాసిం, టిఎన్ఆర్ నాగేశ్వర్ రావు, మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు, నాంపల్లి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నవీన్ కుమార్, ఎస్సై రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలి

## దేవరకొండ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకురాలు శ్రీలక్ష్మి

## వ్యాపారస్తులకు అవగాహన సదస్సు





చింతపల్లి, మెజర్‌న్యూస్ : ఎరువుల దుకాణాల విక్రయదారులు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని దేవరకొండ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకురాలు శ్రీలక్ష్మి తెలిపారు. శుక్రవారం చింతపల్లి మండల వ్యవసాయ అధికారి పి.శ్రావణ కుమారితో కలిసి మాల్ వెంకటేశ్వరనగర్‌లో ఎరువుల దుకాణాల డీలర్లతో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా దేవరకొండ ఏడిఏ శ్రీ లక్ష్మి మాట్లాడుతూ రైతులకు ఎరువులు సకాలంలో అందుబాటులో ఉంచాలని, అలాగే పురుగుమందులను ఎరువులను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని, ఎమ్మార్పీకి మించి అధిక ధరలకు విక్రయిస్తే దుకాణాదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని, దుకాణాలను సైతం సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఎరువుల అమ్మకపు వివరాలను రికార్డుల్లో ప్రతిరోజు పొందుపరచాలని సూచించడం జరిగింది. అలాగే రైతులను ఉద్దేశించి వానాకాలం వేసిన పంటల వివరాలను సర్వేనెంబర్ వారీగా వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈవోలు మధు, శ్రీలత, డీలర్లు పూల యాదయ్య, వాస శ్రీను, వెంకటయ్య, ప్రసాదు, శ్రీశైలం, శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్వీ కారు పార్కింగ్‌ను ప్రారంభించిన ఎంపిపి



కొండమల్లేపల్లి మేజర్ న్యూస్ః పట్టణ కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో గల ఎస్వీ షాపింగ్ మాల్ నందు నూతనంగా నిర్మీత రుసుముతో కార్ పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. కొండమల్లెపల్లి ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ నూతన ఆలోచనలతో యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్కింగ్ కాంట్రాక్టర్ బొడ్డుపల్లి బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి, వైస్ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, ప్రెస్ అసోసియేషన్ మండల అధ్యక్షులు ఎరుకొండ రాము, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, తోటపల్లి వెంకటయ్య, తోటపల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి మున్సిపాలిటీని అబివృద్ధి చేస్తా

## - చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు



భువనగిరి మేజర్‌న్యూస్ఃభువనగిరి మున్సిపాలిటిలోని అన్ని వార్డులను అబివృద్ధి చేస్తానని భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు.అందులో భాగంగా 21వ వార్డులోని డ్రైనేజీపై స్లాబ్ వేసే పనులను చైర్మన్ వెంకటేశ్వర్లు మరియు వార్డు కౌన్సిలర్ ఉదయగిరి విజయ్‌కుమార్‌తో కలసి జరుగుతున్న పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాటలాడుతు తాను చైర్మన్ అయిన తరువాత తన వార్డును అన్ని విధాలుగా అబివృద్ధి చేస్తానని,అలాగే వార్డు కౌన్సిలర్ తో కలసి వార్డులో ఉన్న సమస్యలను తీర్చుతామని అన్నారు.ఈ కార్యక్రమములో పంచద్దుల శేఖర్,మహమ్మద్ అలీ,డిఈ కొండల్ రావు తదితరులు పాల్గోన్నారు.

# స్పెషల్ అధికారులు గ్రామాల్లో ప్రత్యేక పాత్ర వహించాలి




చండూర్ మేజర్ న్యూస్ః స్పెషల్ అధికారులు గ్రామాల్లో ప్రత్యేక పాత్ర వహించాలని ఎంపీపీ అవ్వారి గీత శ్రీనివాస్, జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం, సమావేశంలో మాట్లాడుతూ గురువారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో చివరి జన రల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం మొదలైనందున జి.పి.లలో ఎక్కడ కూడా జ్వరాలు, అంటువ్యాధులు ప్రబలకుండా వైద్యాధికారులతో పాటు గ్రామ, మండల స్థాయి అధికారులు కలిసి పనిచేస్తూ నివారణకు కృషి చేయాలని సూచించారు. గ్రామాలలో ప్రాథమిక ఉన్నత పాఠశాల, హైస్కూల్ పాఠశాల ఆవరణను శుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత ప్రత్యేక అధికారులదే అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాలలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని, కుక్కల్ని నివారించాలని సభ దృష్టికి ఎంపిటిసిలు తీసుకొచ్చారు. బోడంగిపరిధిలో మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని సభ దృష్టికి ఎంపిటిసిలు తీసుకొచ్చారు. ఎంపిటిసిల, జడ్పిటిసిల పదవి కాలం ముగుస్తున్నప్పటికీ ప్రజల్లో కలిసిమెలిసి ఉండే విధంగా ఉండాలన్నారు. అనంతరం ఎంపీపీ, ఎంపిటిసిలకు సన్మానం చేశారు. అధికారులు ప్రజా ప్రతనిధులకు సన్మానం చేసి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం, ఎంపీడీవో అనురాధ, తహసిల్దార్ దశరథ, డిప్యూటి తహసిల్దార్ నిర్మలాదేవి, ఎంపిటిసిలు వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ముట్టడిలో పాల్గోన్న నందరాజ్ గౌడ్




భువనగిరి(ఆలేరు), మేజర్ న్యూస్ ః చలో ఢిల్లీ పార్లమెంట్ ముట్టడి కార్యక్రమములో భాగంగా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు ఆలేరు యూత్ కాంగ్రేస్ అద్యక్షులు నందరాజ్ గౌడ్ పాల్గోన్నారు. ఈ సందర్భంగా మాటలాడుతు నీట్ ఎగ్జామ్‌లో జరిగిన అవకతవకలకు పూర్తి భాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామ చేయాలని డిమాండ్ చేసారు.

# గంజాయి రవాణాదారుల అరెస్ట్



కోదాడ రూరల్, మేజర్‌న్యూస్ : ఎక్సైజ్ పోలీసుల దాడుల్లో 900 గ్రాముల డ్రై గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు సీఐ శంకర్ పేర్కొన్నారు. గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు వివరించారు. వారి వద్ద నుండి స్కూటీ స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# డీసీఎం ఢీ, వ్యక్తి మృతి





నేరేడుచర్ల మేజర్ న్యూస్ః నేరేడుచర్ల మండలం రాజీవ్ నగర్‌కు చెందిన షేక్ యుసఫ్ తండ్రి అన్వర్ పాషా, వయసు 55 సం.రాలు అనే అతను తన మోటార్ సైకిల్‌పై సెంట్రింగ్ పని మీద నేరేడుచర్ల నుండి మిర్యాలగూడకు వెళుతుండగా మార్గమధ్యలో నేరేడుచర్ల శివారులో గల అవని రైస్ మిల్లు వద్దకు రాగానే మిర్యాలగూడ వైపు నుండి వస్తున్న డీసీఎం ఢీకోని మృతి చెందాడు. టిజి 08టి 1798 డీసీఎం డ్రైవర్ భాషబోయిన సిద్ది రాములు అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి షేక్ యూసఫ్ యొక్క మోటార్‌సైకిల్‌కి ఎదురుగా వచ్చి తగలడంతో అతనికి తలకి, కాళ్లకి రక్త గాయాలు అయ్యి అక్కడిక్కడే మరణించాడు. మృతుని కుమారుడు యునాస్ దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్‌నాయక్ తెలిపారు.

# మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య



మునుగోడు, మేజర్‌న్యూస్ : సెల్ ఫోన్లో మాట్లాడటం తగ్గించి వ్యవసాయ పనులకు రమ్మన్నందుకు మనస్థాపం చెంది యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని కొరటికల్ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ చందా వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన వల్లూరు లింగయ్యకు ఒక కుమారుడు,కూతురు ఉన్నారు. కూతురు వివాహం కాగా తన కుమారుడు వల్లూరి శివ (22) ఇంటర్ వరకు పూర్తి చేసి తండ్రితో పాటుగా వ్యవసాయ, ఇంటి పనులు చేస్తూ ఉండేవాడు.గత కొంతకాలంగా ముభావంగా ఉంటూ తన సెల్ ఫోన్‌తో ఎక్కువగా కాలం గడుపుతూ ఉండగా వ్యవసాయ పనులు మొదలు అయినందున ఫోన్‌లో మాట్లాడడం తగ్గించి వ్యవసాయ పనులు రమ్మన్నందుకు నా కుమారుడు శివ నాపై అలిగి మనస్తాపం చెంది మేము ఎవరు ఇంట్లో లేని సమయంలో ఇంటి పైకప్పుకు ఉన్న ఇనుపరాడుకు తాడుతో ఉరి వేసుకొని క్షణికావేశంలో ఆత్మహత్య చేసుకున్నాడనీ తన తండ్రి వల్లూరి లింగయ్య శుక్రవారం ఫిర్యాదు చేశారని తెలిపారు.ఎవరి మీద ఏలాంటి అనుమానం లేదని చట్ట ప్రకారం పంచానామ నిర్వహించి మృతదేహం మాకు అప్పగించ గలరని శివ తండ్రి వల్లూరి లింగయ్య ఫిర్యాదులో కోరారని ఎస్ఐ ఒక ప్రకటనలో తెలిపారు.

# బొగ్గు గనులు సింగరేణి సంస్థ కే కేటాయించాలి

## సిపిఎం జులకంటి రంగారెడ్డి




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : కేంద్రంలో ఉన్న భాజపా ప్రభుత్వం బొగ్గు గనులను ప్రైవేటీకరణ చేయాడానికి వేలం వేయాలని చూస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బొగ్గు గనులను నేరుగా సింగరేణి సంస్థకు కేటాయించాలని సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, తీగల సాగర్, సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సుభాష్ విగ్రహం వద్ద నిరసన తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాకును కేంద్ర బిజెపి ప్రభుత్వం వేలంపాటను వేస్తున్నదని సింగరేణి కంపెనీ కూడా ప్రైవేట్ సంస్థలతో వేలంపాటలో పోటీపడాలని స్థితికి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని విమర్శించారు. వాస్తవానికి శ్రావణపల్లిలో సింగరేణి సంస్థ బొగ్గు తవ్వాలి కానీ వేలంపాట ద్వారా ప్రైవేట్ సంస్థలకు అవకాశం కల్పించి బొగ్గు గనులను సరైంది కాదన్నారు. మన రాష్ట్రం నుంచి బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి హైదరాబాద్ కేంద్రంగా వేలంపాటను ప్రారంభించడం సిగ్గుచేటని అన్నారు. బొగ్గు గనులన్నీ ప్రైవేటు సంస్థలకు ఇచ్చిన తర్వాత సింగరేణి మిగిలేదేముంటుందని క్రమంగా సింగరేణి సంస్థను బలహీనపరిచి నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. నగదీకరణ పేరుతో దేశంలో ఆరు లక్షల కోట్ల విలువైన అస్తూలను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టిందని అందులో భాగంగానే కోట్ల విలువైన గనులను ప్రైవేటు సంస్థలకు ఇవ్వాలని నిర్ణయాన్ని తీసుకుందని విమర్శించారు. గత పది సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం దాదాపుగా 200 బొగ్గు బావులను ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టారని ప్రభుత్వ రంగంలో గనులు లేకపోతే యువతకు ఉపాధి అవకాశాలు కనుమరుగవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ఉండి కూడా బొగ్గు గనుల వేలాన్ని అడ్డుకోలేకపోయారని విమర్శించారు. ప్రస్తుతం సింగరేణి సంస్థలో 40 వేల మంది పర్మినెంట్ కార్మికులకు మరో 26,000 మంది కాంట్రాక్టు కార్మికులకు ఉపాధి కల్పిస్తున్నదని రికార్డు స్థాయిలో అతి తక్కువ ధరకే నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేస్తున్న ఘనత సింగరేణి సంస్థకే చెందుతుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు అనేక రూపాలలో ఆదాయాన్ని తీసుకొస్తున్న సింగరేణిని ప్రైవేటీకరణ అప్పజెప్పి ప్రభుత్వ ఉపాధి అవకాశాలను కొల్లగొడుతున్న కేంద్ర ప్రభుత్వ ధమననీతిని రాష్ట్ర ప్రజానీకం ఖండించాలని అన్నారు. బొగ్గు గనుల ప్రైవేటీకరణ వేగంగా జరిగితే విద్యుత్తు ధర విపరీతంగా పెరుగుతుందని అన్నారు. సింగరేణికి చెందిన 22 బొగ్గు బావుల్లో బొగ్గు నిల్వలు అడగండి పోయాయని కొత్త బ్లాకులో తవ్వకాలు ప్రారంభించాలని కానీ కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఇందుకు అనుమతించకుండా మోకాలు అడ్డుతున్నదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వల్ల తెలంగాణ ప్రజానీకానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని కాబట్టి శ్రావణపల్లి బ్లాకు తో పాటు మిగతా బ్లాక్ లను కూడా తక్షణమే సింగరేణి అప్పగించాలని ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వము అఖిలపక్షాన్ని కలుపుకొని కేంద్రం మీద ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు. అందుకు అనుగుణంగా రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకొని శాసనసభ తీర్మానం చేయాలని లేని పక్షంలో ప్రజానీకాన్ని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చూదతమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు బండా శ్రీశైలం, వి.వెంకటేశ్వర్లు, మహ్మద్ సలీం, పి.నర్సిరెడ్డి, దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, కుంభం కృష్ణ రెడ్డి, అద్రూరి శ్రీను, మంగారెడ్డి, అశోక్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నర్సింహ, రవి, శంకర్, నరేష్ పాల్గొన్నారు.

# కెవిపిఎస్ జిల్లా స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

పాలకవీడు మేజర్ న్యూస్ః కెవిపిఎస్ సూర్యాపేట జిల్లా స్థాయి సామాజిక శిక్షణా తరగతులు సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 30, జులై 1, రెండు రోజుల పాటు జరగనున్నాయని వాటిని జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మద్రి నాగేశ్వర రావు విజప్తి చేశారు. 1998లో అక్టోబర్ 2న ఆత్మగౌరవం, సమానత్వం కుల నిర్మూలన లక్ష్యసాధన కోసం ఏర్పడిందని గడిచిన 26 సంవత్సరాలుగా సామాజిక ఉద్యమ ప్రస్తానంలో అనేక సమస్యల పోరాటాలు నిర్వహించి విజయం సాధించింది అన్నారు. అంటరాని తనం కుల వివక్షలపై గ్రామాల్లో సర్వే నిర్వహించి 125 రకాల వివక్షతను గుర్తించి రూపుమాపడానికి ప్రత్యేకమైన కమీషన్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు



అనుసరిస్తున్నటువంటి దళిత వ్యతిరేక విధానాలపై సమస్యల పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన కోరారు. రాజ్యాంగ రక్షణ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కందగట్ల అనంత ప్రకాష్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టేష్, కెవిపిఎస్ నాయకులు మీసాల మట్టయ్య, రైతు సంఘం నాయకులు వడ్డే సైదయ్య, డివైఎఫ్ఐ నాయకులు మోదాల నరసింహ అత్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఈఓ



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల కేంద్రంలో జిల్లా విద్యాధికారి భిక్షపతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని, అమ్మ ఆదర్శ పాటశాల పనులు వేగవంతంగా సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశలల్లో విద్యార్థుల నమోదు పెంచాలని సూచించారు. ఉపాధ్యాయులు ఉన్నారు.

**మునుగోడు :** మండల కేంద్రంలోని చండూరు రోడ్‌లో ఉన్న కస్తూర్బా గాంధీ



బాలిక విద్యాలయంలను జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి శుక్రవారం అకస్మిక తనిఖీ చేసినారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి పాఠశాలల్లో కల్పిస్తున్నటువంటి సౌకర్యాలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా పాఠశాలల్లో జరుగుతున్న మరమతుల పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించినారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు అందించేటువంటి భోజనం, తరగతి గదులను పరిశీలించినారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు బుక్స్‌ను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ ఏస్ఓ సంధ్యారాణి,ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడిగా గుగులోతు సురేష్ నాయక్

కోదాడ, మేజర్ న్యూస్ : ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడిగా గుగులోతు సురేష్ నాయక్‌ను నియమించారు. హైదరాబాద్‌లో గిరిజిన విద్యుత్ భవన్‌లో జరిగిన సమావేశంలో జాతీయ అధ్యక్షుడు డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్, రాష్ట్ర అధ్యక్షుడు భూక్యా కోట్యా నాయక్ ల చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. బాణోతు నందలాల్, బర్మావత్ హుస్సేన్ నాయక్, చంద్రశేఖర్, అశోక్ పాల్గొన్నారు.

**డాక్యుమెంట్స్ పోయినవి**

మిర్యాలగూడ నుండి నల్గొండ యందు కారులో ప్రయాణిస్తున్న గా మిర్యాలగూడ ఈదులగుడ ప్రాంతంలో టీ తాగుతున్న సమయంలో డాక్యుమెంట్ నెంబర్ 261/1987, నల్గొండకు సంభందించిన ఒరిజినల్ పోయినది. దొరికినవారు కింది నెంబర్‌కి సంప్రదించండి. కె.చంద్రకళ, భర్త సైదులు, నల్గొండ ఫోన్ : 9666095000

# పివి నరసింహారావు జయంతి వేడుకలు



భువనగిరి, మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్ర రాజకీయ దురంధ్దరుడు,బహు భాషా కోవిదుడు, భారతదేశ ప్రదాన మంత్రి స్వర్గియ పివి నరసింహారావు జయంతి వేడుకలను బ్రహ్మణ సేవా సమితి ఆద్వర్యంలో భువనగిరి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణరావు పాల్గోన్ని మాటలాడుతు తెలంగాణ రాష్ట్రంలోని ఎదైన ఒక జిల్లాకు పివి జిల్లాగా నామకణ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అయన దేశంనకు చేసిన సేవకు గుర్తు అని అన్నారు. అర్దిక సంస్కరణలు తీసుకు వచ్చిన గొప్ప నాయకుడు అని కొనియాడినారు. ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు ఆకవరం రమేష్,జిల్లా కార్యదర్శి దానం రాజేశ్వరరావు ఆద్వర్యంలో నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు నాగరాజ్ శర్మ, డాక్టర్ నరసింహ్మారావు, చందుపట్ల రామ్మోహనరావు, కోటి శర్మ, శ్రీనివాస్‌రెడ్డి, రాజు కడుపు లక్ష్మణరావు తదితరులు పాల్గోన్నారు.

**భువనగిరి ః** తెలంగాణ దురంధ్దురుడు,బహుప్రజ్ఞాశాలి, రాజకీయ పండితుడు,



తెలుగు వాడు భారతప్రవాని పివి నరసింహ రావు 103వ జయంతి వేడుకలను సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు ఆద్వర్యంలో భువనగిరి పట్టణంలోని బాబు జగ్జీవన్ రావు చౌరస్తా వద్ద ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమమునుకు ముఖ్య అతిధులుగా భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశేట్టి వెంకటేశ్వర్లు, డిసిసి డెలిగెట్ తంగళ్లపల్లి రవి కుమార్,భువనగిరి మాజీ మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్ తదితరులు పాల్గోన్ని,ఘనంగా నివాళ్లులు అర్పించి మాటలాడుతు దక్షిణ భారత దేశం నుండి మొదటి ప్రదానిగా రికార్డు గా,భారత దేశంను సరోన్నతముఖంగా అబివృద్ధి చేసిన నాయకుడు అని కోనియాడినారు. 1991 నుండి 1996 వరకు దేశ ప్రదానిగా పనిచేసారని తెల్పారు. ఆర్దిక వ్యవస్దలో ఒక విప్లవాత్మకమైన మార్పును తీసుకు వచ్చి,గాఢిలో పెట్టిన నాయకుడు అని అన్నారు. దేశంలోనే ఒక ప్రభుత్వం మైనీర్టిలో ఎన్నప్పుడు ఐదు సంవత్సరాలు నడిపిన వ్యక్తి పివి నరసింహారావు అని అన్నారు. ఈ కార్యక్రమములో యూత్ కాంగ్రేస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ గిరిష్ కుమార్,గాంధీ భవనం ఆడ్మినిస్ట్రేషన్ ఇంచార్జ్ కౌన్సిలర్ ఎండి సలావుద్దీన్,సీనియర్ నాయకులు బెండ లాల్‌రాజ్,సామల రవీందర్,ఎండి జలీల్,శ్రీనివాస్,తాడూరు నరసింహ,జిన్న మల్లేశం,గంగాదేవి బాల్‌రాజ్,తదితరులు పాల్గోన్నారు.

# స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎం.ఎ.కృష్ణన్

భువనగిరి మేజర్‌న్యూస్ఃభువనగిరి పట్టణంలోని రెండవ తిరుపతిగా పేరుగాంచిన శ్రీ స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి ని యాదాద్రిభువనగిరి జిల్లా జిల్లా గ్రామీణాభివృద్ది అధికారి ఎం.ఎ.కృష్ణన్ కుటుంబ సమేతంగా దర్శించుకుని స్వామి వారి ఆశీస్సులను అందుకున్నారు.



# ధరణి రికార్డుల పరిశీలన వేగవంతం చేయాలి

## యాదాద్రి జిల్లా కలెక్టర్ జెండగే హనుమంతు కొండిబా



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : ధరణి భూ రికార్డుల పరిశీలన వేగవంతం చేయాలని అధికారులకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ జెండగే హనుమంతు కొండిబా ఆదేశించారు. శుక్రవారం ఆయన బుధవారం పోచంపల్లి పురపాలక కేంద్రంలోని మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ధరణి రికార్డులను ఆయన పరిశీలించారు. త్వరగా రికార్డుల పరిశీలన అధికారులు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీకాంత్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ నాగేశ్వరరావు, ఎంఆర్ఐ వెంకట్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సైదిరెడ్డి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ నాయకులని అనవసరంగా బదనాం చేస్తే సహించేది లేదు

## మండల పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్





దామరచర్ల, మేజర్‌న్యూస్ ః మండలంలో వ్యక్తిగత ఘర్షణకు కాంగ్రెస్ పార్టీ నాయకులని గాని సంబందం లేదు కొందరు బీఆర్ఎస్ పార్టీ నాయకులు వ్యక్తిగత లాభాల కోసం కొందరు అమాయకులని మద్యం మత్తులకు బానిస చేసి అమాయకుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. వాళ్లని ఉసిగొల్పి విష ప్రచారం చేస్తున్నారు. నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డీసీసీ శంకర్ నాయక్ మీద బురద చల్లడం సరిఅయినది కాదు. శంకర్ నాయక్‌ని అనవసరంగా బదనాం చేస్తే సహించేది లేదని, అధికారం కోల్పోయిన బాధలో మతిస్థిమితం కోల్పోయి బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఏం చేయాలో తెలియక ఇలాంటి ప్రచారాకలకు పాల్పడుతున్నారన్నారు. త్వరలో బీఆర్ఎస్ పార్టీ నాయకుల అవినీతి చిట్టా బయట పెడతానన్నారు. ఈ కార్యక్రమంలో కల్లెపల్లి మాజీ సర్పంచ్ జనార్ధన్ నాయక్, పుట్టలగడ్డ మాజీ సర్పంచ్, బాషా నాయక్, మాజీ సర్పంచ్ లింగనాయక్, కందుల నరసింహారెడ్డి, అల్లం నాగరాజు, జీడయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

# 1000 పేర్లతో స్వర్ణగిరిశునికి అభిషేకం

భువనగిరి, మేజర్‌న్యూస్ ః శ్రీ స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉదయం 7 గంటలకు వేద పండితులు తులసీదళాలు, పలు రకాల పూలతో సహస్రనామార్చన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో వేద మంత్రాలతో పూజారి వేధ పఠనాన్ని ప్రారంబించి 1000 పేర్లతో స్వర్ణగిరిశునికి అభిషేకం చేసారు. భక్తులు ఈ కార్యక్రమములో పెద్ద సంఖ్యలో పాల్గోన్నారు. ఆర్చనలతో భక్తులు సకల శుభాన్ని పొందాలనే ఆకాంక్షతో ప్రార్దనలు చేసారు.

# హాలియా పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ





హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా మున్సిపాలిటీలో నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ హాలియా పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. మండల పరిధిలో గల గ్రామాల గురించి, పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల గురించి ఎస్ఐ సతీష్ రెడ్డిని, సిబ్బందిని అడిగి తెలుసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు, హాలియా సిఐ జనార్దన్ గౌడ్ పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల యూనియన్ జెండా ఆవిష్కరణ



భూదాన్‌పోచంపల్లి, మేజర్ న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల కేంద్రంలో సెక్షన్ విద్యుత్ కార్యాలయం వద్ద శుక్రవారం తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ జెండా దిమ్మె ఏర్పాటుచేసి జిల్లా అధ్యక్షులు పగిడం యాదగిరి చేతుల మీదుగా యూనియన్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా ప్రాంతీయ కార్యదర్శి యస్ అమర్నాథ్ ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ 24 గంటలు ఎండానక వాన అనక ప్రాణాలు సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్న విద్యుత్ ఉద్యోగుల సంక్షేమం కోసం 1104 యూనియన్ అండగా ఉంటుందని అన్నారు. యూనియన్ దిమ్మె ఏర్పాటు చేయడానికి కృషిచేసిన పోచంపల్లి సెక్షన్ లీడర్ మిస్బావుద్దీన్, బొల్లెపల్లి మహేష్‌లను ప్రత్యేకంగా అభినందించారు. విద్యుత్ ఉద్యోగులకు గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లను వెంటనే ఇవ్వాలని, విద్యుత్ ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేసే విద్యుత్ ఉద్యోగులకు అవసరమాకు భద్రతా పరికరాలను యాజమాన్యం వెంటనే ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జోగు వెంకటేశం, జిల్లా అదనపు కార్యదర్శి ఏ.తిరుమలయ్య, జిల్లా కోశాధికారి ఏ శ్రీనివాసరెడ్డి, చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు అల్లె రమేష్, చౌటుప్పల్ డివిజన్ కార్యదర్శి గంగుల సోమేశ్వర్ రెడ్డి, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ రెడ్డి, డివిజన్ అదనపు కార్యదర్శులు అశోక్ నోముల యాదయ్య, డివిజన్ ట్రెజరర్ సురేష్, భువనగిరి డివిజన్ అధ్యక్షులు మీర్జా షకీల్ బేగ్, కార్యదర్శి టి రమేష్ రెడ్డి గుణగంటి బాబుగౌడ్, శ్రీరామ్ రెడ్డి, సోమిరెడ్డి, జనార్దన్, మహేష్, నరసిములు స్వామి, మహేష్, యాకుబ్ పాషా, ఎలేంద్ర కుమార్, బొల్లెపల్లి మహేష్, అశోక, జంగయ్య, సాయికృష్ణ పాల్గొన్నారు.



పనుల పురోగతి పై

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి భేటి



భువనగిరి మేజర్‌న్యూస్ః అర్ అండ్ బి అధికారులతో జరిగిన సమావేశంలో అర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి తో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి కూడ పాల్గోన్నారు. ఈ సందర్భంగా భువనగిరి నియోజక వర్గంలోని రోడ్లు,బ్రిడ్జీల పనుల పురోగతిపై చర్చించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. వరంగల్ హైవే పైన ఉన్న రామకృష్ణపురం,సింగన్నగూడెం,కొండమడుగుల వద్ద విజయవాడ హైవే పోచంపల్లి,రోడ్డు కొత్తగూడెం వద్ద అండర్‌పాసులు ఏర్పాటు చేయాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం కోరగా వెంటనే మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు.

## ఎచ్‌ఎండిఏ కమీషనర్ సర్పరాజ్ అహ్మద్‌ను కలసిన ఎమ్మెల్యే కుంభం



భువనగిరి మేజర్‌న్యూస్ఃహైద్రాబాద్‌లోని స్వర్ణ జయంతి భవనంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి ఎచ్‌ఎండిఏ కమీషనర్ అహ్మద్ సర్పరాజ్‌ను కలసి భువనగిరి ప్రాంతంలోని రోడ్లు సుందరీకరణ, పోచంపల్లి,బీబీనగర్,భువనగిరి పెద్ద చెరువు ను మినీ ట్యాంక్‌బండ్‌గా పలు అబివృద్ధి పనులపై చర్చించారు. మూసి ప్రక్షాళనపై మూసి రివర్ ప్రంట్ మేనేజింగ్‌డైరెక్టర్ అమ్రపాలితో కూడ చర్చించారు.

## ఫ్రై డే - డ్రై డే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పంచాయతీ అధికారి

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః రాయినిగూడెం గ్రామంలో పర్యటించి గ్రామంలోని ఇండ్లలో తిరగి పరిసరాల పరిశుభ్రత, వర్షాల కారణంగా నలిచిన నీరు తొలగించడం, పారిశుద్య కార్యక్రమాలు పర్యవేక్షించారు. కొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న వనమహోత్సవం కార్యక్రమానికి మొక్కలు నాటుటకు గాను గుంతలు తవ్వి 2 మీటర్ల ఎత్తు గల మొక్కలు సిద్దంగా ఉంచుకోవాలని, విఐపి ప్లాంటేషన్‌కి స్థలాలు ఎంపిక చేసుకోని సిద్దంగా ఉండాలని సూచించారు. అంటు వ్యాధుల నివారణ కు అన్ని శాఖల వారు కలిసి యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో బ్లీచింగ్ పౌడర్, ఫినాల్, ఇతర దోమల నివారణ మందుల నిల్వ ఉంచుకో వలసినదిగా ఆదేశించారు. జిల్లాలోని అందరూ పంచాయతీ కార్యదర్శులు ప్రతి రోజు ప్రజలకు అందుబాటులో ఉండవలసిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ మౌలానా, పంచాయతీ కార్యదర్శి సుధీర్, ఎఎన్‌ఎం హెల్త్ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# డిసిసిబి పై మరోసారి కాంగ్రెస్ జెండా ఎగిరింది

### పార్టీలకతీతంగా రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు పోతాం

### రెండు మూడు రోజులలో చైర్మన్‌ఎన్నిక

### డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

నల్గొండ జిల్లా బ్యూరో

నల్గొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్(డిసిసిబి)ను పార్టీలకతీ తంగా రైతు సంక్షేమమే ధ్యేయంంగా ముందుకు తీసుకుపోతామని డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం నల్గొండ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిపై పెట్టిన అవిశ్వాస తీర్మాణంపై బ్యాంకు సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అవిశ్వాసం నెగ్గిన అనంతరం డిసిసిబి డైరెక్టర్లతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ నల్గొడం డిసిసిబిపై మరోసారి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరిందని అన్నారు. అవిశ్వాసానికి 19 మంది డైరెక్టర్లకు 15 మంది హాజరయ్యారని పేర్కొన్నారు. ఎన్ని ఇబ్బందులు గురిచేసిన డైరెక్టర్లంతా అవిశ్వాసానికి హాజర య్యారని తెలిపారు. అవిశ్వాసానికి మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రులు కుందూరు జానారెడ్డి, రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, డైరెక్టర్లంతా సహకరించారని వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, నల్గొండ పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, డిసిసిబి డైరెక్టర్లు ఎసిరెడ్డి దయాకర్ రెడ్డి, పాశం సంపత్ రెడ్డి, అంజయ్య, గుడిపాటి సైదులు, వీరస్వామి, కొండా సైదులు, కోడి సుష్మ, కరుణ, అనురాధ, అందెల లింగయ్య యాదవ్, రామచంద్రయ్య, జూలూరు శ్రీనివాస్, జయరాం నాయక్, బంటు శ్రీను, పలువురు కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యుఐ కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఐదేళ్ల పాలన సంతృప్తినిచ్చింది

### - ఎంపీపీ నెమ్మది బిక్షం జడ్పిటిసి మామిడి అనిత అంజయ్య

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : ఐదేళ్ల పాలన ఎంతో సంతృప్తినిచ్చిందని ఎంపీపీ నెమ్మది బిక్షం, జడ్పిటిసి అనిత అంజయ్య అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్ రెడ్డి సహకారంతో ఎన్నో ఏళ్ల కలలను సహకారం చేసి కాలేశ్వరం జలాలతో మండలాన్ని సస్యశ్యామలం చేశామని, విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ జిల్లాలోని ఈ మొట్ట మొదటిసారిగా కేజీబీవీ భవనం పూర్తి చేశామని అన్నారు. తమ ఐదేళ్ల పదవికాలంలో పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందించిన అధికారులు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు పత్రికా విలేకరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు వివిధ శాఖల అధికారులు తమ తమ నివేదికలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా హెచ్‌ఇఓ చంద్రశేఖర్ రాజు మాట్లాడుతూ వివిధ గ్రామాలలోని ఆరోగ్య ఉప కేంద్రాలకు కనీస వసతులైన నీరు, కరెంటు కూడా కల్పించలేదని, సంబంధిత అధికారులు ఇకనైనా వస్తువులు కల్పించాలని సభదృష్టికి తీసుకుని వచ్చారు. ఎంపీపీ నెమ్మది బిక్షం కల్పించుకొని తక్షణమే ఆరోగ్య ఉపకేంద్రాలలో నీటి వసతులు కల్పించాలని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్‌కు తెలిపారు. ఐసిడిఎస్ నివేదిక వివరించే సమయంలో డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు అందించే పౌష్టికాహారం సరిగా అందడం లేదని వారు పోషకాహార లోపంతో బాధపడుతున్నారని తెలిపారు. పోషకాహారం సరైన తక్షణమే అందించి వారి పోషక విలువలు పెంచే విధంగా కృషి చేయాలని సభ దృష్టికి తీసుకు వచ్చారు. తమ పదవి ముగుస్తుండడంతో తమకది చివరి సమావేశం అని జెడ్పిటిసి అనిత అంజయ్య కంటనీరు పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, వైస్ ఎంపీపీ గార్లపాటి సింగారెడ్డి, మండల ప్రత్యేక అధికారి రాములు, ఎంపీడీవో జె.వెంకటేశ్వరరావు, సూపర్డెంట్ బాణాల శ్రీనివాస్, ఎంపీఓ దొడ్డి నరేష్, ఏవో కృష్ణ సందీప్, ఏపిఎం అజయ్ నాయక్, ఏపీవో రవి, మండల విద్యాధికారి రవి, మండల వైద్యాధికారి స్రవంతి, మండల పశు వైద్యాధికారి యర్రంశెట్టి కిరణ్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు హనీఫా, వెంకటమ్మ, వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.




## అక్రమంగా టికెట్ల విక్రయం

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయం ఉచిత దర్శన క్యూలైన్ లో కొబ్బరికాయ చిప్పలు అర్థభాగం సేకరణ కాంట్రాక్ సిబ్బంది చేతివాటం. ధర్మదర్శన క్యూలైన్‌లో భక్తుల నుండి అక్రమంగా 150 రూపాయల టికెట్‌లను సేకరిస్తున్నట్టు భక్తుల సమాచారం మేరకు టంటం వెంకటేష్ అనే వ్యక్తి పట్టుబడినట్టు ఆలయ అధికారులు తెలిపారు. 150 రూపాయల టికెట్లు భక్తుల నుండి అక్రమంగా సేకరించి ఇతర భక్తుల విక్రయించే ప్రయత్నం చేస్తూ దేవస్థానంకు ఆర్థిక నష్టం చేస్తున్నందుకు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు తెలిపిన ఆలయ అధికారులు ఘటనకు కారణమైన కొబ్బరికాయల అర్థభాగం సేకరణ కాంట్రాక్టర్ బిట్టు కిషోర్ టెండర్ రద్దు చేయుటకు నోటీస్ అందజేసినట్టు తెలిపిన ఆలయ అధికారులు.

సూర్య



## డీసీసీబీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించబోతున్న కుంభం శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

మునుగోడు, మేజర్‌న్యూస్ : ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ గొంగిడి మాహేందర్ రెడ్డిపై టిఆర్ఎస్ పార్టీకి చెందిన 14 మంది డైరెక్టర్లు అవిశ్వాస తీర్మానం కోరుతూ కొద్ది రోజుల క్రితం డిసిఒ కిరణ్ కుమార్‌కు లేఖ అందజేశారు. డైరెక్టర్లు ఇచ్చిన అవిశ్వాస తీర్మానంపై శుక్రవారం నల్గొండ డిసిసి కార్యాలయంలో అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ నిర్వహించారు. ఇందులో 15 మంది డైరెక్టర్లు మహేందర్ రెడ్డికి వ్యతిరేకంగా ఓటు వేశారు దీంతో అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో గొంగిడి మహేందర్ రెడ్డి తన చైర్మన్ పదవినీ కోల్పోయారు. త్వరలో మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులతో డీసీసీబీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించబోతున్న మునుగోడు పిఎసిఎస్ చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డినీ పలువురు కాంగ్రెస్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అభినందలు తెలిపిన వారిలో టిపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్ నేత, మునుగోడు ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమన పల్లి సైదులు, చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనా రెడ్డి, బోయ దేవేందర్, చొల్లేడు ఉపసర్పంచ్ గోదాల శంకర్ రెడ్డి, ఎంపీటీసీ వనం నిర్మల యాదయ్య, బండారు మల్లేశం, బుడిగపాక రవి, తాటికొండ సైదులు, సాగర్ల లింగస్వామి, బీసం విజయ్ కుమార్, బోయ సురేష్, పుట్ట శ్రీనివాస్ రెడ్డి, జంగిలి నాగరాజు, పొలగొని ప్రకాశ్ గౌడ్, జిట్టగోని సైదులు(పండ్ల బండి సైదులు) తదితరులు ఉన్నారు.

## డీసీసీబీ చైర్మన్‌గా కుంబం శ్రీనివాస్ రెడ్డి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్ (డిసిసిబి)ను పార్టీలకతీతంగా రైతు సంక్షేమ ధ్యేయంగా ముందుకు తీసుకుపోతామని డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం నల్గొండ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పై పెట్టిన అవిశ్వాసం తీర్మానంపై బ్యాంకు సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.అవిశ్వాసం నెగ్గిన అనంతరం డిసిసిబి డైరెక్టర్లతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ నల్లగొండ డిసిసిబిపై మరోసారి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరిందని అన్నారు. రాజకీయాలకు అతీతంగా రైతు సంక్షేమమే ధ్యేయంగా బ్యాంకును ముందుకు తీసుకుపోతామని అన్నారు. బ్యాంకును దినదిన అభివృద్ధి చేస్తూ రైతులకు అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. గత పాలకులు డిసిసిబికి రాజకీయ రంగు కులిమి ఇష్టానుసారంగా వ్యవహరించారని అన్నారు. తాము రాజకీయాలకు అతీతంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. బ్యాంకు డైరెక్టర్లు, అధికారులు, ఉద్యోగుల సలహాలు సూచనలతో అన్ని విధాలుగా రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తామని అన్నారు. అవిశ్వాసానికి 19 మంది డైరెక్టర్లకు 15 మంది హాజరయ్యారని పేర్కొన్నారు. ఎన్ని ఇబ్బందుల గురిచేసిన డైరెక్టర్లంతా అవిశ్వాసానికి హాజరయ్యారని తెలిపారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తాము అవిశ్వాస తీర్మానం పెట్టి నెగ్గించుకున్నామని స్పష్టం చేశారు. అవిశ్వాసానికి మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, మాజీ మంత్రులు కుందూరు జానారెడ్డి, రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, డైరెక్టర్లంతా సహకరించారని, ఈ సందర్భంగా వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, డిసిసిబి డైరెక్టర్లు ఎసిరెడ్డి దయాకర్ రెడ్డి, పాశం సంపత్ రెడ్డి, అంజయ్య, గుడిపాటి సైదులు, వీరస్వామి, కొండా సైదులు, కోడి సుష్మ, కరుణ, అనురాధ, అందేల లింగయ్య యాదవ్, రామచంద్రయ్య, జూలూరు శ్రీనివాస్, జయరాం నాయక్, బంటు శ్రీను, పలువురు కాంగ్రెస్ మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవీకాలం ముగుస్తున్న ఎంపీపీ, ఎంపీటీసీలకు ఘన సన్మానం

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : ఎంపీపీ, ఎంపీటీసీల పదవీకాలం జూలై 3తో ముగుస్తుండగా వారిని సన్మానించేందుకు ఎంపిడిఓ జన్జనాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలోని మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆత్మీయ సన్మానం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన ఎంపీటీసీ సభ్యులను, ఎంపీపీని అధికారులు, మాజీ సర్పంచులు వివిధ గ్రామాల నాయకులు ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా గత ఐదు సంవత్సరాలలో పాలకవర్గంతో తమకు గల సంబంధాలను పంచుకున్నారు. రానున్న రోజుల్లో అత్యున్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, వైస్ ఎంపీపీ గార్లపాటి సింగారెడ్డి, మండల ప్రత్యేక అధికారి రాములు, ఎంపీడీవో జె.వెంకటేశ్వరరావు, సూపర్డెంట్ బాణాల శ్రీనివాస్, ఎంపీఓ దొడ్డి నరేష్, ఏవో కృష్ణ సందీప్, ఏపిఎం అజయ్‌నాయక్, ఏపీవో రవి, మండల విద్యాధికారి రవి, మండల వైద్యాధికారి స్రవంతి, మండల పశువైద్యాధికారి యర్రంశెట్టి కిరణ్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు హనీఫా, వెంకటమ్మ, వివిధ శాఖల అధికారులు వివిధ గ్రామాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, ఆత్మీయులు, వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సూపర్ మార్కెట్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీ

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూధాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని రిలయన్స్ స్మార్ట్ పాయింట్, సూపర్ మార్కెట్‌లను శుక్రవారం ఫుడ్ సేఫ్టీ జిల్లా అధికారి స్వాతి, ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డా”ఎం.సుమన్ కళ్యాణ్ ఆకస్మిక తనిఖీ చేశారు. అమ్మే ప్రతి పధార్థముల పై మ్యానుఫ్యాక్చరింగ్ తేదీ, ఎక్స్‌పైరీ తేదీ తప్పకుండ ఉండాలని, అనుమతి పొంది ఉన్న పదార్థాలను మాత్రమే అమ్మాలని లేనిచో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సూపర్ మార్కెట్స్‌ను మొత్తం తిరిగి ప్రతి వస్తువును పరిశీలించారు. వారి దగ్గర నుంచి శాంపిల్స్ సేకరించి హైదరాబాదులోని టెస్టింగ్ ల్యాబ్‌కు పంపించారు. సేకరించిన ఆహార శాంపుల్స్ కల్తీ అని తేలినట్లయితే దాని ఆధారంగా చట్టపరమైన చర్యలు ఉంటాయని, ప్రజలకు అందించే ఆహారపదార్థాలు కల్తీ లేకుండా ఆరోగ్యకరంగా ఉండాలని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్స్ హేచ్చరించారు. అదే విధంగా ఆహార పదార్థాల వ్యాపారస్తులు ఎవరైనా పాల వ్యాపారులు, కిరాణా కొట్టు వ్యాపారులు, బేకిరీలు,స్వీట్ హౌస్ లు,బియ్యపు వ్యాపారులు, మాంసం అమ్మే వ్యాపారులు, చేపలు అమ్మే వ్యాపారస్తులు, కూరగాయలు అమ్మే వ్యాపారస్తులు, మొదలగువారు తప్పకుండా ఫుడ్ లైసెన్సు తీసుకోవాలని తెలియజేశారు.

## అర్బన్ బ్యాంకు చైర్మన్, పాలకవర్గ సభ్యులకు ఘన సన్మానం

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : పోచంపల్లి చేనేత కార్మిక చీరల ఉత్పత్తి దారుల సంఘం ఆద్వర్యంలో పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఎన్నికలలో ఘనవిజయం సాధించి ఛైర్మెన్‌గా ఎన్నుకోబడిన తడ్క రమేష్, వైస్ చైర్మన్ భారత రాజేంద్ర ప్రసాద్, డైరెక్టర్లుగా ఎన్నిక కాబడ్డ ఏలె హరిశంకర్, సూరేపల్లి రమేష్, కర్నాటి బాలసుబ్రహ్మణ్యం, రాపోలు వేణు, కొండమడుగు ఎల్లస్వామి, మహిళా డైరెక్టర్లు గుండు కావ్య, కర్నాటి భార్గవిలను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడ్క వెంకటేష్ పాల్గొన్నారు. బ్యాంకు చైర్మన్ తడక రమేష్ మాట్లాడుతూ భవిష్యత్తులో బ్యాంక్ సేవలను సామాన్యులందరికీ చెరవేస్తానని, బ్యాంక్ అభివృద్ధిలో తనదైన ముద్ర వేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు అంకం మురళి, అధ్యక్షులు రాపోలు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పాలాది యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఏలే పాండు, సహాయ కార్యదర్శి ఆడేపు ఆంజనేయులు, కోశాధికారి కుడికాల బలరాం, గౌరవ సలహాదారులు బోగ రమేష్, 11వ వార్డు కౌన్సిలర్ కుడికాల అఖిల, మాజీ అధ్యక్షులు రుద్ర శ్రీశైలం, మాజీ ఉపాధ్యక్షులు వనం బుచ్చిదాసు, మాజీ ప్రధాన కార్యదర్శి కడవేరు శేఖర్, డైరెక్టర్లు చింతకింది దామోదర్, సకినాల నాగయ్య, మేకల రామకృష్ణ, నక్క రామచంద్రం, రేగోటి శ్రీను, కడవేరు రామేశ్వర్, కుడికాల భాస్కర్, అంకం సాయి, బోగ నర్సింహ, పెంట నవీన్ పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగుయిన వైద్యం అందించాలి

### పాలడుగు ప్రభావతి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : జిల్లాలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రైమరీ హెల్త్ సెంటర్స్ ఏరియా ఆసుపత్రులను బలోపేతం చేసి డాక్టర్లు నర్సులు సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. ఈరోజు ఐద్వ ఆధ్వర్యంలో నల్గొండ మండలం రాములబండ పిహెచ్సిలో తిప్పర్తి మండల కేంద్రం పిహెచ్సిలో సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిహెచ్‌ఈఎల్ లో మందుల కొరత ఉందని అవసరమైన మందులు సరఫరా చేయాలని అన్నారు. కనీస సౌకర్యాలు కూడా లేవని నిధులు కేటాయించి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. పీహెచ్సీలలో నెట్ సౌకర్యం లేకపోవడం వలన డాటా ఎంట్రీ చేసే పరిస్థితి లేదన్నారు. కనీసం మంచినీళ్లు కూడా లేవని అన్నారు. ఐ డ్రాప్స్ కూడా సరఫరా లేవని తెలియజేశారు. ఈ సమస్యలపై త్వరలో జిల్లా వ్యాప్తంగా సర్వేలు నిర్వహించి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వ రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, బొల్లోజు భారతమ్మ, మనమ్మ సుభద్ర లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## హాస్పిటల్ కార్మికులు వేతనంకు డిఎం ఆఫీస్ ముట్టడి

### పల్ల దేవేందర్ రెడ్డి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ఆసుపత్రి కార్మికులకు వేతనాల పెంపు కై 3న డియంఈ ముట్టడికి తరలి రండి. పల్లా దేవేందర్ రెడ్డి తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్ సూపర్వైజర్ కార్మికులకు కనీస వేతనాల పెంపుకై జూలై మూడవ తేదీన చలో (డీఎంఈ) వైద్య విద్య సంచాలకుల కార్యాలయాన్ని ముట్టడిస్తున్నట్లు తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్ర ఆసుపత్రి వద్ద జరిగిన మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్‌ను సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పారదర్శకంగా అందడం లేదని కార్మికులు తీవ్రమైన ఆర్థిక దోపిడీకి గురవుతున్నారని అన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం ప్రతి కార్మికునికి 15600 రూపాయల నుండి పిఎఫ్ ఈఎస్ఐ కటింగ్స్ పోను 13600 రూపాయలు నేరుగా కార్మికుని ఖాతాలో జమ కావలసి ఉందని ఇదే జీవో 60 కింద ప్రభుత్వ వైద్య రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందికి అమలవుతున్న థర్డ్ పార్టీ ఏజెన్సీ కింద పనిచేస్తున్న పారిశుద్ధ్య పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు మాత్రం అమలు కాకపోవడం శోచనీయమన్నారు. అప్పటి డిఎంఈ కాంట్రాక్టర్లకు దోచి పెట్టే విధంగా దొడ్డి దారిన తప్పుడు సర్కులర్ విడుదల చేసి కార్మికులను తీవ్రమైన అన్యానికి గురి చేశారని అన్నారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26 వేలకు పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. వైద్య విద్యా సంచాలకులు కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి ఆసుపత్రి కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ సెలవులు అమలు చేయాలని కోరారు. ఆస్పత్రిలో తొలగించిన కార్మికులను మానవత దృక్పథంతో విధుల్లోకి తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు యాదగిరి ఎల్లమ్మ పద్మ సబిత మనేమ్మ మల్లిక విజయ్ వెంకటమ్మ శ్రీదేవి పార్వతమ్మ మౌలాబి నాగమణి, అరుణ విజయ రేణుక, భాగ్యమ్మ పాల్గొన్నారు.

ఫోటో: 28 కొండమల్లెపల్లి 01

## అంగన్వాడీ సెంటర్లో బరువు ఎత్తుల మేళా

కొండమల్లేపల్లి మేజర్ న్యూస్: మండలంలోని చినఅడిశర్లపల్లి అంగన్వాడీ సెంటర్‌లో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ తిప్పర్తి రాధ ఆధ్వర్యంలో పిల్లల బరువులు, ఎత్తుల మేళా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ రాధా మాట్లాడుతూ ప్రతి నెల 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలకు బరువులు, ఎత్తులు తీసి పిల్లల ఆరోగ్య అభివృద్దిని అంచనా వేయండం జరుగుతుందని, పెరుగుదల పర్యావేక్షణ కార్డులు పిల్లల తల్లిదండ్రికి చూపించి వారి పోశష అభివృద్దిని తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది అని అన్నారు.మూడు సంవత్సరాలు నిండిన ప్రతి బిడ్డలను అంగన్‌వాడీలో చే ర్పించాలని తల్లిదండ్రులను కోరడం జరిగిందన్నారు. ప్రైవేట్ బడులకు ధీటుగా ఇంగ్లీష్ విద్య, పాఠ్యపుస్తకాలు, టైం టేబుల్ ప్రకారం ఆటాపాటలతో విద్యను, యూనిఫాం అందిస్తామని, విద్యతోపాటు వారి ఆరోగ్యం, శారీరక, మానసిక ఉల్లాసాలను పెంపొందిస్తామని, లంచ్ అవసరం లేకుండా ఒక్క పూట భోజనము, గుడ్డు స్నాక్స్ అందిస్తామని, గ్రామంల్నో పిల్లలను అంగన్వాడీలో ఉండాలని తల్లిదండ్రులను కోరామని సూపర్‌వైజర్ రాధా తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ సరస్వతి, ఎంఎల్‌హెచ్‌ఓ అనూష, అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మీ, హెల్పర్ ధనమ్మ, ఆశ నీలమ్మ, గ్రామంలోని తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరుకావడం జరిగింది.

## ఏబి స్విచ్ బోర్డులు ఏర్పాటు చేయాలి

మోత్కూర్, మేజర్‌న్యూస్ ః మోత్కూర్ పట్టణంలో ఏబి స్విచ్ బోర్డులు లేకపోవడం వల్ల అడపా దడపా కరెంట్ పోతుందని బీసీ రిజర్వేషన్ సాధన సమితి బిఆర్ఎస్ఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నాడు మోత్కూరుకు వచ్చిన స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్‌కి బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఎబి స్విచ్ బోర్డులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గీత సొసైటి సంఘం మాజీ అధ్యక్షులు బుర్ర యాదయ్య, నర్సింహ్మ తదితరులు ఉన్నారు.

### సివిల్ సప్లై హమాలీ కార్మికులకు

# నూతన ఒప్పంద వేతనాలను వెంటనే అమలు చేయాలి

### నెమ్మాది వెంకటేశ్వర్లు ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి సిఐటియు

చివ్వెంల, మేజర్‌న్యూస్ : సివిల్ సప్లై హమాలీ కార్మికులకు నూతన ఒప్పంద రేట్లను వెంటనే అమలు చేయాలని ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ కార్యదర్శి వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని సివిల్ సప్లై హమాలీ కార్మికులతో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2024 జనవరి ఒకటి నుంఇ నూతన రేట్ల ఒప్పందాన్ని అమలు చేయాల్సి ఉన్నగానీ కాలాయాపన చేయడం ఏమిటి అని నెమ్మాది అన్నారు. ప్రభుత్వం అంగీకరించిన పిఎఫ్ స్వీరర్లకు కనీస వేతనాలు వెంటనే అమలు చేయాలని కోరారు. నిత్యవసర వస్తువులు అందించడంలో హమాలీల పాత్రం కీలకమని, హమాలీలను ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తించాలని కనీసం వేతనంతో పాటు పిఎఫ్, ఇఎస్ఐ పెన్షన్ గ్రాట్యూటి తదితర చట్టబద్ధ హక్కుతో పని భద్రత కల్పించాలని నెమ్మాది కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘంము అధ్యక్షుడు అమ్మయ్య, ఉపాధ్యక్షుడు యేసు, నవీన్, వెంకన్న, వినయ్ వెంకన్న, ఈదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తుర్కపల్లి పాల ఉత్పత్తిదారుల సహకారం సంఘం ఎన్నిక

తుర్కపల్లి మేజర్ న్యూస్ః తుర్కపల్లి పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం చైర్మన్ ఎం. చంద్రం ను ఎన్నుకున్న డైరెక్టర్లు, నూతన డైరెక్టర్లు, జీవిలికపల్లి మల్లేష్, సోమొల్ల సతీష్ ఎన్నుకునాన్రు. కార్యక్రమంలో యాదాద్రి జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధనా కార్యదర్శి పసుల సత్యనారాయణ యాదవ్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు బోరెడ్డి మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు గంగదరి నర్సింములు, పసుల కొము రమ్మ, బోయిన చంద్రయ్య, బోయిని శ్రీను, పసుల నర్సిములు, ఆకుల నితీష్, బోయిని పుష్పలత, సోమల్ల కరుణాకర్, బోయిని నర్సయ్య, పసుల కనుకరాజు, నకలి వెంకటయ్య, బోయిన మురళి, శ్రీహరి, భిక్షపతి, ఆకుల నర్సయ్య పాల్గొన్నారు.

# భోర్ మోటర్ రిపేర్ చేయించిన కౌన్సిలర్ పంగరెక్క స్వామి

భువనగిరి మేజర్‌న్యూస్ఃనీలగిరి థియోటర్ నద్దగుట్ట వద్ద భోర్ రిపేర్‌కు వచ్చిన విషయంను 8వ వార్డు కౌన్సిలర్ పంగరెక్క స్వామి తెలుసుకుని వెంటనే ముపన్సిపాల్ సిబ్బంది ని తీసుకుని భోర్ మోటర్‌ను రిపేరు చేసి అక్కడి ప్రజలకు నీటి సైకర్యంను అందించారు.కాలనీ వాసులకు ఎలాంటి నీటి ఎద్దడి లేకుండ చేసారు.ఈ కార్యక్రమములో మున్సిపాల్ సిబ్బంది శంకరయ్య,పాపయ్య,కృష్ణ,వార్డు ప్రజలు పాల్గోన్నారు.

# మసీద్ కమీటి ఆద్యక్షులుగా బురాన్, ప్రదాన కార్యదర్శిగా ఎండి షానూర్ బాబ

భువనగిరి(మోటకొండురు) మేజర్‌న్యూస్ఃమోటకొండూర్ గ్రామములోని మజీద్ ఏ రెహమానియ కమీటి నూతన అధ్యక్షులుగా బురాన్, ప్రదాన కార్యదర్శిగా ఎండీ షానూర్ బాబను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా వారు మాటలాడుతు మజీద్ అబివృద్ధికి అందరిని కలుపుకుని అబివృద్ధి చేస్తామని తెల్పారు.తమను ఎన్నుకున్న వారందరికి ధన్యవాదంలు తెల్పారు.ఈ కార్యక్రమములో కమీటి ఉపాధ్యక్షులుగా అఫ్జల్, సహయ కార్యదర్శిగా అన్వర్, కోశాధికారిగా చాంద్,కార్యవర్గ సభ్యులు గా మహమ్మ జాంగిర్, సుభాని, అంకుష్, జహంగీర్‌లను ఎన్నుకున్నారు.

# ముదిరాజ్ రిజర్వేషన్ సమస్యలను పరిష్కరించాలి

### - దాసరి వీరన్న ముదిరాజ్

భువనగిరి మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర ఎన్నికలలో భాగంగా కాంగ్రేస్ పార్టి ముదిరాజ్‌ల రిజర్వేషన్ సమష్యలను పరిష్కరిస్తామని ఇచ్చిన హామీ మురకు కాంగ్రేస్ పార్టి అధికారంలోకి వచ్చిన సందర్బంగా ఇచ్చిన హామీని వెంటనే పరిష్కరించాలని తెలంగాణ మెపా రాష్ట్ర కార్యదర్శి దాసరి వీరన్న కాంగ్రేస్ ప్రభుత్వంను డిమాండ్ చేసారు.ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన జర్నలిస్టుల సమావేశంలో దాసరి వీరన్న మాటలాడుతు ముదిరాజ్‌ల ధీరకాల కోరిక బీసీ-డి నుండి బీసీ-ఏలోకి మార్చాలని కోరారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక ఎన్నికల మీటింగ్‌లలో ముదిరాజ్‌ల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెల్పారు.రాబోవు స్దానిక సంస్దల ముందు తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు.త్వరలో జరుగు మంత్రివర్గ విస్తరణలో ముదిరాజ్‌లకు సముస్దీతి స్దానం కల్పించాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా నాయకులు మాదాను నర్సింహ,మాదాను రాములు,దొంతరబోయిన వెంకన్న,దాసరి ఆర్వపల్లి సాయిని మనోహర్,దాసరి ఈశ్వర్,కృష్ణ పాల్గోన్నారు.

# అర్బన్ కాలనీ ప్రజల అవగాహన కోసం సూచిక బోర్డులు

### - పోలిశెట్టి అనిల్ కుమార్



భువనగిరి మేజర్‌న్యూస్ఃఅర్బన్ కాలనీకి పోవు మార్గంలో ఉన్న రైల్వేగేట్ వద్ద పనులు జరగబోవుచున్న సందర్బంగా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా సీనియర్ ప్రజా నాయకుడు,మాజీ మున్సిపాల్ కౌన్సిలర్,జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ పోలిశేట్టి అనిల్ కుమార్ ఆద్వర్యంలో రైల్వే గేట్ వద్ద సూచిక బోర్డును ఏర్పాటు చేసారు.1వ వార్డు,15వ వార్డు,16వ వార్డు ప్రజలు భువనగిరి పట్టణంలోకి పోవాలంటే కిసాన్ నగర్ నుండి ఇటివల నూతనంగా ఏర్పాటు చేసిన దారి గుండ పోవచ్చునని తెల్పారు.అదేవిదంగా శ్రీరామ్ నగర్‌కు పోవు ప్రజలు గంజ్ ప్రాంతం నుండి నడక దారి గుండ పోవచ్చునని తెల్పారు.ఈ కార్యక్రమములో వస్తువుల అభినయ, రమేష్,సతీష్,మీట్టు,చింటు తదితరులు పాల్గోన్నారు.

# సర్వేల్ గురుకుల పాఠశాల సమస్యలను వెంటనే పరిష్కరించాలి చేయాలి

సంస్ధాన్ నారాయణపురం(మేజర్‌న్యూస్)ః మండలంలోని సర్వేల్ గ్రామ పరిధిలో ఉన్న గురుకుల పాఠశాలలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీసి యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తిక్‌గౌడ్ అన్నారు. గురుకుల పాఠశాలను శుక్రవారం సందర్శించి మాట్లాడుతూ ప్రస్తుతం నడుతున్న పాఠశాల భవనము శిథిలావస్థకు చేరిందని గత ప్రభుత్వంలో ఏడాది క్రితం అత్యాధునిక హంగులతో నిర్మించిన భవనాలను ప్రారంభించకుండా సంవత్సర కాలం పాటు కాలక్షేపం చేస్తూ చోద్యం చూస్తున్న విద్యాధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఎన్నో ఎళ్ల క్రితం నిర్మించిన భవనాలలో విద్యార్థులు సరైన మౌలిక వసతులు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారని పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసి యువజన సంఘం మండల అధ్యక్షులు కోప్పు రామకృష్ణ, ఉపాధ్యక్షులు కొల్లూరి నవీన్ పాల్గోన్నారు.

# ఘనంగా రత్నపురం బలరాం జన్మదిన వేడుకలు

భువనగిరి, మేజర్‌న్యూస్ : బిజెపి భువనగిరి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం జన్మదినం సందర్బంగా బిజెపి యువమోర్చా భువనగిరి పట్టణ శాఖ ఆద్వర్యంలో స్దానిక ఏరియా ఆసుపత్రిలో రోగుల మద్య ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా ముందుగా కేక్ కట్ చేసి రోగులకు పండ్లు పంపిణి చేసారు.నిండు నూరేళ్ళు జీవించాలని,బిజెపి పార్టీలో అంచలెంచలుగా ఎదగాలని అందుకు భగంతుడు దీవేనలు ఇవ్వాలని కోరుకున్నట్టు తెల్పారు.ఈ కార్యక్రమములో బిజెవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్,బిజెవైఎం పట్టణ అధ్యక్షులు కానుకుంట్ల రమేష్,మహిళా మోర్చా అధ్యక్షురాలు యంజాల మల్లికా నాగు,నరేష్,మల్లికార్జున్,రత్నపురం ప్రవీణ్ ,శ్రీధర్,రావుల సంతోష్,కడారి కృష్ణ,తదితరులు పాల్గోన్నారు.

# రవీంద్ర భారతిలో ఎమ్మార్పీఎస్ రజతోత్సవాలకు కరపత్రం విడుదల

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల కార్యక్రమం జులై 7న రవీంద్ర భారతిలో రజతోత్సవాల కరపత్రాన్ని శుక్రవారం విడుదల చేయడం జరిగింది. గరిడేపల్లి మండల అధ్యక్షుడు మాతంగి సంజీవ్ మాదిగ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జాతీయ ఉపాధ్యక్షులు నన్నే పొంగు సైదులు మాదిగ, హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జీ పెద్ద పంగు కాటయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి రావూరు విజయభాస్కర్ మాదిగ పాల్గొన్నారు.

# చెన్నపట్నం ఫిల్టర్ కాపీ షాప్ ప్రారంభం

### మునిసిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, డాక్టర్ జాస్తి సుబ్బారావు



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : కృష్ణప్రియ థియేటర్ సమీపంలో నూతనంగా ఏర్పాటుచేసిన చెన్నపట్నం ఫిల్టర్ కాపీ షాప్‌ను డాక్టర్ జాస్తి సుబ్బారావు ప్రారంభించారు. మునిసపల్ చైర్మన్ సామినేని ప్రమీల రమేష్, చింతకంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మహబూబ్ జాని, రాష్ట్ర నూర్ భాషా సంఘం ఉపాధ్యక్షుడు షేక్ మదీనా మీరా, కౌన్సిలర్ కల్లూరు పద్మజ, నాయబ్ రసూల్, ఖాజా హుస్సేన్, ఖాజా రహమతుల్లా పాల్గొన్నారు.

# మల్లయ్యా హైదరాబాద్‌లో వ్యాపారం చేసుకో

### మంత్రి ఉత్తమ్ దంపతులకు పదేళ్ల దాకా తిరుగులేదు

### ఉద్యమకారులు రాయపూడి వెంకటనారాయణ, స్వరాజ్యలక్ష్మి



కోదాడ, మేజర్ న్యూస్ : కోదాడ మజీ ఎమ్మెల్యే బి.మల్లయ్య యాదవ్ ఇక హైదరాబాద్‌లో వ్యాపారం చేసుకోవాలని ఉద్యమకారులు రాయపూడి వెంకటనారాయణ, స్వరాజ్యలక్ష్మి హితవు పలికారు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి దంపతుల హయాంలో కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో ఎలాంటి మచ్చ లేకుండా అవినీతిరహిత పాలన కొనసాగుతుందన్నారు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి దంపతులకు కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో పదేళ్ల పాటు ఎలాంటి ఢోకా ఉండదన్నారు. రైతుల రుణమాఫీపై మల్లయ్య విమర్శ చేశాడని, సీఎం రేవంత్ ఇచ్చిన మాటకు కట్టుబడి గడువు తేదీ లోగా రుణమాఫీ చేశారు. మరి మల్లయ్య ఇప్పుడు తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట ముక్కు నేలకు రాస్తారా అని ప్రశ్నించారు. ఉద్యమకారులు తమ స్వంత డబ్బులను పెట్టి, కష్ట నష్టాలు ఎదుర్కొని ప్రాణాలు పనంగా పెట్టి పార్టీని నిర్మించారు. చీమలు పెట్టిన పుట్టలో పాములు దూరుతాయి అన్న చందంగా మల్లయ్య పార్టీలో చేరి పదవులు అనుభవిస్తూ, పార్టీని భ్రష్టు పట్టించారని వాపోయారు. మల్లయ్య నియోజకవర్గంలో చేసిన అవినీతి పనులు అందరికి తెలుసు అన్నారు. ఇకపై మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి దంపతులపై విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు.

# మోత్కూర్‌ను మోడల్ సిటీగా తీర్చిదిద్దుతా

## ఎమ్మెల్యే మందుల సామేల్





మోత్కూర్ మేజర్ న్యూస్ః రానున్న ఐదు సంవత్సరాలలో మోత్కూరును మోడల్ సిటిగా తీర్చిదిద్దుతానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. గురువారం పిఎసిఎస్‌లో నిర్వహించిన సంఘం 23వ కార్యవర్గ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మోత్కూర్‌లో ఉన్న వనరులను ఉపయోగించుకోని మండల అభివృద్ధికి పాటుపడనున్నట్లు తెలిపారు. పిఆర్ రోడ్ల మరమ్మత్తులు, 30 పడకల ఆసుపత్రి అగ్ని మాపక కేంద్రమునకు శాశ్వత ప్రభుత్వ భవనముతో పాటు, మోత్కూర్‌ను రెవిన్యూ డివిజన్ ఏర్పాటుకై కృషి చేయనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీకి 4,5 సార్లు నిధులు విడుదల చేయడం వల్ల వడ్డీ కూడా మాఫీ కాలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని, రైతులకు మేలు చేసే విధంగా ఉంటుందన్నారు. రైతు సేవా సహకారం సంఘంలో గత 20 సంవత్సరాలుగా జరిగిన అవకతవకలు చాలా ఉన్నాయని, వాటి పరిష్కారానికి విచారణ కమిటీని కూడా వేయాలని తీర్మాణం చేసినట్లు తెలిపారు. రైతులకు కావలసిన ఎరువులు సకాలంలో అందించుటకు డిఏపి, యూరియా, కాంప్లెక్స్ ఎరువులు సంఘంలో అందుబాటులో ఉన్నాయని, రైతులు వినియోగించుకోవాలని చైర్మన్ కోరారు. ఈ సమావేశంలో సంఘం డైరెక్టర్లు డాక్టర్ జి లక్ష్మీనర్సింహ్మారెడ్డి, కారుపోతుల ముత్తయ్య తాళ్లపల్లి స్వామి, జిట్ట లక్ష్మయ్య, బండ పద్మ, బుషిపాక సుజాత, ఆకుల వెంకటేశ్వర్లు, పురుగుల మల్లయ్య, దేవసరి రాములు, సంఘ కార్యదర్శి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవా ఉత్సవం



యాదగిరి కొండ, మేజర్ న్యూస్ : ప్రముఖ పుణ్య క్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయం భులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాలతో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు. శుక్రవారం వివిధ కైంకర్యాల్లో వచ్చిన ఆదాయం 18,29,075.

# ప్రాజేక్టు నీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## నీటిని విడుదల చేసిన బాలునాయక్

డిండి, మేజర్‌న్యూస్ ; డిండి ప్రాజేక్టు క్రింది రైతులు నీటిని వృదా చేయకుండా సద్వినియోగం చేసుకొవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆయన శుక్రవారం డిండి ప్రాజేక్టు నీటిని విడుదల చేసిన కార్యక్రమంలో మెఖ్య అథిదిగా పాల్గోని రైతులకు ఖరీఫ్ పంటకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన రైతులనుద్దేశించి మాట్లాడుతు, రైతులకు కావాల్సి ఇరిగేసన్ సమస్యల పరిస్కారానికి పూర్తి స్తాయిలో ప్రభుత్వం సిద్దంగా వుందని, ముఖ్యంగా సింగరాజ్‌పలి, యస్‌ఎల్‌బిసి, డిండి లిఫ్ట కిమ్‌లను త్వరలో పూర్తిచేయుటకు రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్దంగా వున్నారని, వ్వవసాయ ఋణాలు సైతం రెండు లక్షలు ఒకేదపా మాపి చేయుటకు రంగం సిద్దమైయిందని తెలిపారు. ఇరిగేషన్ పనులు వెగవంతంగా జర్గుతాయని తెలిపారు. ఆలాగే రైతులకు వ్వవసాయ రైతు బందు క్రింద కేవలం వ్వవసాయం చేసిన బూములకు మాత్రమే రైతు బంద్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రాజేక్టు నీటిని అచ్చంపేట ఎమ్మేల్యే వంశి కృష్ణతో కలిసి విడుదల చేశారు.

ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మాదవరం దేవెందర్ రావు, ఎమ్‌పిపి మాదవరం సునిత జనార్ధన్ రావు, నాయకులు వెంకటేశ్వర్ రావు, మండల పార్టి అధ్యక్షులు రాజేష్ రెడ్డి, బద్దెల శ్రీనివాసులు, నాగర్జున్ రెడ్డి, లక్పతి నియక్, రెఖానాయక్, బీముడు, మేకల కావన్న, విష్నువర్ధన్ రెడి బాస్కర్ రెడ్డి, నల్లవెల్లి ధామోదర్ రెడ్డి, నాగేశ్వర్ రావు, సిపిఐ నాయకులు వెంకటరమణ, బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, శైలేశ్, మైనోద్దిన్ పాల్గోన్నారు. ఇరిగేస్ అతిది గృహంలో విలేకరల్తో మాట్లాడుతు, అమ్మ లక్షర పాటశాల కార్యక్రమం ద్వార పది కోట్ట ద్వార పాఠశాలల్లో పనులు చేపించినట్లు తెలిపారు. ప్కరతి పాఠశాలకు ఉచిత విద్యుత్‌ను ఇ్వ్వున్నుట్లు తెలిపారు.





# ధరణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

## కలెక్టర్ హనుమంత్ కె.జండగే



మోత్కూర్, మేజర్‌న్యూస్ ః ధరణి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కె. జండగే రెవిన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం మోత్కూర్ తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి దరణి పెండింగ్ దరఖాస్తులను, ధరణి రిజిష్ట్రేషన్లను పరిశీలించారు. ధరణి మాడ్యూల్ సంబంధించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఆయన వెంట తహసిల్దార్ డి. రాంప్రసాద్, రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

# ప్రజా ప్రతినిదులు లేరని ప్రజా సమస్యల పట్ల అధికారులు నిర్లక్ష్యం చేయరాదు






## డిండి సర్వసభ్య సమావేశంలో బాలునాయక్

డిండి, మేజర్‌న్యూస్ ; గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎమ్‌పిటిసిలు, తదితర ప్రజా ప్రతినిదులు లేరని అదికారులు ప్రజా సమస్యల పట్లా నిర్లక్ష్యం చేరాదని దేవరకొండ ఎమ్మేల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆయన శుక్రవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిదిగా పాల్గోని ప్రసంగించారు. గ్రామాల్లో ఇప్పటికే సర్పంచ్‌లు లేరని, వచ్చే నేల 4 నుండి ఎమ్‌పిటిసి, జడ్‌పిటిసిలు సైతం పదవి కాలం ముగియ్యనుందని అన్నారు. గ్రామంలో ఇప్పటికే సమస్యలున్నాయని వాటికి తోడు అదికారులు నిర్లక్ష్యం వహిస్తే మరింత పేరుకుపోయే అవకాశం వుందని జాగ్రత్తగా వుండాని ఆదేశించారు. ఇంతకాలం సేవలు అందించిన ఎమ్‌పిపి, జడ్‌పిపి, ఎమ్‌పిటిసలకు దన్యవాదాలు తెలపి, వారికి శాలువాలలు, మోమొంటోలతో ఘనంగా సన్మాణించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు, కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నికల వేల ప్రజలకు ఇచ్చిన ప్రతి హామినొ నిలబెట్టుకుంటుందని, ముఖ్యంగా రైతులకు 2 లక్షల వ్వవసాయ ఋణాలు ఒకే దపాల్లో మాపి చేయుటకు సిద్దమైయిందని, కాని వ్వవససాయం చేసిన బూములకు మాత్రమే ఇవ్వన్నుట్లు తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా, రోడ్లకు, వెంచర్లకు, వ్వవసాయేతర వాటికి ఇచ్చే సమస్యే లేదని తెలిపారు. డిండి పట్టణ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామిని నేనవేర్చేటయు సిద్దంగా వున్నానని తెలిపారు. మండల పరదిలోని ప్రతి గ్రామంలో వున్న విద్యుత్ సమస్యలను తమ అబివృద్ధి నిదుల నుండి పూర్తి స్తాయిలో పరిస్కరించన్నుట్లు తెలిపారు. అనంతరం డిండిలో ఇంతకాలం తహసీల్దార్‌గా పనిచేసి ఇరిగేషన్ లో వున్న రైతుల భూముల విషయం కలేక్టరేట్‌కు పంపిన తిరుపతయ్యను శాలువాలతో సన్మానించారు. త్వరలో ప్రమోషన్‌పై బదలితో వెల్లన్నుట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్‌పిపి, మాదవరం సునిత జనార్ధన్ రావు, జడ్పిటిసి మాదవరం దేవెందర్ రావులు , ఎమ్‌పిటిసిలు శేఖర్ రెడ్డిడ, రాదిక, వెంకటయ్య, శ్రీలత తదితరులు తమ తమ పదివి కాలంలో జర్గిన విషయాలను మాట్లాడారు. డిండి అంగడి బజారు రోడ్డు పనులను త్వరలో పర్తి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌పిడిఓ దానియల్, ఆర్‌ఐ శ్యామ్, మండల వైద్యాదికారి డాక్టర్ శైలి, పిఆర్‌ఎఇ విజయ్ కుమార్, ఐసిడిసి సూపర్‌వైజర్ రేణుకా రెడ్డి, జయరాజ్, పురుశోత్తం పాల్గోన్నారు.